పలేకరులు కావలెను

ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును


JBN NEWS 24/7

MOBILE : 8886090199, 9885211993,



# అనంత ప్రభ

తెలుగు దిన పత్రిక




అనంతపురం 5

శ్రీ సత్యసాయి

మంగళవారం 7 ఏప్రిల్ 2026


# జలధారతో ప్రతి ఎకరానికి నీరు









యాడికి, ఏప్రిల్ 6 (అనంత ప్రభ )

రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరు అందించే లక్ష్యంతో జలధార కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. యాడికిలో నిర్వహించిన నీటి భద్రత, సాగునీటి సంఘాల బాధ్యత సభలో సీఎం 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేసి, నీటి భద్రత యాప్‌ను ప్రారంభించారు. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి,నిలిచిన నీటిని జలాశయంగా మార్చాలి అని పిలుపునిచ్చిన సీఎం, చెక్‌డ్యామ్‌లు, ఇంకుడు గుంతలు, తుంపర సూక్ష్మ సేద్యంపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. అనంతపురంలో నీరు లేని ఏళ్లు గడిచాయి, రైతులను ఆదుకున్నది టీడీపీ ప్రభుత్వమే అని గుర్తుచేశారు. డ్రిప్ ఇరిగేషన్‌కు 90 శాతము సబ్సిడీ ఇచ్చిన ప్రభుత్వం తమదేనని, అందువల్లే రాయలసీమ దేశానికి హార్టికల్చర్ హబ్ అయిందని చెప్పారు. పూర్వోదయతో సీమ అభివృద్ధి పుంజుకోనుంది. రాయలసీమ అభివృద్ధికి రూ.30 వేల కోట్లు పూర్వోదయ ద్వారా, మరో రూ.70 వేల కోట్లు పెట్టుబడుల రూపంలో రాబోతున్నాయని సీఎం వెల్లడించారు. చేపట్టిన జల సంరక్షణ చర్యల వల్ల 1.92 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయని, అనంతపురంలో 20 వేలకు పైగా ఎండిపోయిన బోర్లు మళ్లీ పనిలోకి వచ్చాయని తెలిపారు. రబీ ఖరీఫ్‌కు సమృద్ధిగా నీరు రాష్ట్రానికి వార్షికంగా 1300 టీఎంసీల నీరు అవసరమని, ప్రస్తుతం 65 శాతము రిజర్వాయర్లలో నీటి నిల్వ ఉందని సీఎం పేర్కొన్నారు. హంద్రీ నీవా, పట్టిసీమ వంటి పథకాల ఫలితంగా రాయలసీమ చివరి గ్రామాల వరకూ నీరు చేరుతోందని చెప్పారు. గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల భారాన్ని పెంచితే, కూటమి ప్రభుత్వం వాటిని తగ్గించిందని విమర్శించారు. అమరావతి పలకడానికే భయపడిన పార్టీ వైసీపీ అని, రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీ వైసీపీదేనని, అమరావతిపై విరక్తి చూపడం వారి రాజకీయాల అసలు సిసలైన రూపమని సీఎం మండిపడ్డారు. పిచ్చి ముదిరి మావిగన్ అంటూ కొత్త పేర్లు పెట్టుకుంటున్నారు, 50 పార్టీల్లో 49 అమరావతికి మద్దతు, ఒక్క వైసీపీ మాత్రమే వ్యతిరేకం అని ఆరోపించారు. 2047 నాటికి ఏపీని అగ్రస్థానానికి తీసుకెళ్లే ప్రణాళిక సిద్ధంగా ఉందని తెలిపారు. పెట్టుబడులు వస్తుంటే కొందరికి జీర్ణం కావడం లేదు రాష్ట్రంపై పగ పట్టి పెట్టుబడులను అడ్డుకుంటున్న వారిని ప్రజలు దూరం పెట్టాలని సీఎం పిలుపునిచ్చారు. ఆడబిడ్డల జోలికి వస్తే అది వారి చివరి రోజు అవుతుంది అని హెచ్చరించారు. కల్తీ ప్రసాదం వంటి ఘటనలను తీవ్రంగా ఖండించారు. యాడికి సభలోనే తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధి నివేదికను ప్రజల ముందు సీఎం తెలిపారు. పనితీరులో బలహీనతలు ఉన్న శాఖల అధికారులను వేదికపైనే వివరణ అడిగారు. ఉచిత ఇసుక విధానాన్ని కొనసాగిస్తామని చెప్పారు. అధికారులను సూపర్ అచీవర్స్, అచీవర్స్, పెర్ఫార్మర్స్, లెర్నర్స్ విభాగాలుగా వర్గీకరిస్తున్నట్టు ప్రకటించారు. జై అమరావతి నినాదాలతో యాడికి మారుమోగింది సభకు రాగానే ప్రజలు జై అమరావతి నినాదాలతో స్వాగతం పలికారు. అమరావతికి పార్లమెంటు చట్టబద్ధత రావడంపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం స్టాళ్లను సందర్శించి జిల్లాలో చేపట్టిన జల సంరక్షణ చర్యలను, ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఇంటికి ఆరోగ్యం లక్ష్యంతో ఉచిత కంటి శిబిరం

## ఈనెల 8 నుంచి 14 వ తారీకు వరకు ఉచిత కంటి పరీక్షలు



ధర్మవరం, ఏప్రిల్ 6 (అనంత ప్రభ)

ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సంక్షేమం పట్ల రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు తన సేవా దృక్పథాన్ని మరోసారి చాటుకున్నారు. ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి చొరవ, మార్గదర్శకత్వంలో సంస్కృతి సేవా సమితి సహకారంతో ప్రముఖ శంకర నేత్రాలయ ( ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరుగుతోందని మంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ ఉచిత కంటి శిబిరం ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో 08-04-2026 నుండి 14-04-2026 వరకు ప్రతిరోజూ ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు నిర్వహించబడనుందని మంత్రి కార్యాలయం తెలిపింది. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను వారి దరిదాపుల్లోనే అందించాలనే సంకల్పంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. ఈ శిబిరంలో కంటి సంబంధిత పలు వ్యాధులకు సమగ్ర పరీక్షలు నిర్వహించబడతాయి. దృష్టి లోపాల నిర్ధారణ, కంటి వ్యాధుల గుర్తింపు, అవసరమైన వారికి తగిన చికిత్స అందించబడుతుంది. ముఖ్యంగా కంటి శుక్లం (క్యాటరాక్ట్) ఉన్న వారికి ఉచితంగా xూా లెన్స్‌తో ఆధునిక పద్ధతిలో శస్త్రచికిత్సలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ శస్త్రచికిత్సలు 12-04-2026 నుండి 16-04-2026 వరకు నిర్వహించబడతాయని స్పష్టం చేశారు. అలాగే ఈ శిబిరంలో బీపీ, షుగర్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించబడతాయి. మైక్రోస్కోపిక్ స్మాల్ ఇన్సిజన్ విధానంతో సురక్షితమైన ఆపరేషన్లు చేసి, ఆపరేషన్ అనంతరం అవసరమైన మందులు, ఫాలోఅప్ సేవలు కూడా పూర్తిగా ఉచితంగా అందించబడతాయని మంత్రి కార్యాలయం వెల్లడించింది. పేద మరియు సాధారణ ప్రజలకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టబడినట్లు పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కంటి పరీక్షలు చేయించుకోవాలని మంత్రి కార్యాలయం విజ్ఞప్తి చేసింది.

## మాకు నీళ్లు ఇప్పించండి --- ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



యాడికి, ఏప్రిల్ 06 (అనంత ప్రభ)

యాడికి మార్కెట్‌యార్డు ప్రజావేదికలో జరిగిన నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ తాను మొదటిసారి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో యాడికి కాలువ, ముచ్చుకోట రిజర్వాయర్‌లకు నీటి కేటాయింపుల కోసం ముఖ్యమంత్రిని కలిసి అభ్యర్థించానని తెలిపారు. జీవో ఇవ్వకపోయినా ప్రతి చెరువుకీ, ప్రతి కాలువకీ నీళ్లు అందించే బాధ్యత నాదే అని సీఎం ఇచ్చిన హామీ వెంటనే అమల్లోకి వచ్చిందని చెప్పారు. తాడిపత్రి సమావేశాలు ముగిసేలోపే అధికారుల నుంచి ఫోన్ కాల్ వచ్చి నీటి విడుదలకు ఆదేశాలు చేరాయని గుర్తుచేశారు. సాధారణంగా డిసెంబర్‌కే ఎండిపోయే యాడికి ప్రాంత చెరువుల్లో ఈసారి ఏప్రిల్‌లో కూడా నీళ్లు ఉండటం సీఎం నిర్ణయాల ప్రభావమేనని అన్నారు. ఈనాటి భగీరథుడు సీఎం చంద్రబాబు అని అభివర్ణించారు. జెసి దివాకర్ రెడ్డి శాసనసభ్యులుగా ఉన్న సమయంలో నార్పల, యాడికి కాలువలు, క్లస్టర్ కాలువలు, పెండేకల్ చాగల్లు రిజర్వాయర్లను దాదాపు 70 శాతము వరకూ పూర్తి చేశామని, మిగిలిన పనులు పూర్తయ్యాక 1.50 లక్షల ఎకరాలకు నీరు అందించే సామర్థ్యం సిద్ధంగా ఉ ంటుందని తెలిపారు. యాడికి యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ యాడికిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల డ్రాప్‌అవుట్లు పెరిగాయని, భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో ఉద్యోగావకాశాలు మారుతున్న నేపథ్యంలో స్థానిక యువతకు భరోసా కల్పించాలంటే సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడం అత్యవసరమని చెప్పారు. మా రైతుల భవిష్యత్తు, మా యువత భద్రత కోసము మాకు నీళ్లు ఇప్పించండి అంటూ ముఖ్యమంత్రికి విన్నవించారు

## కటకటాలు పాలైన నకిలీ ఏసీబీ కేటగాడు

- మాజీ తహశీల్దారు ను బెదిరించి 50 లక్షలు వసూలు
- అధికార పార్టీ పేరు చెప్పుకుంటూ
- నకిలీ ఏసీబీ పేరుతో హల్చల్



కూడేరు, ఏప్రిల్ 4 (అనంత ప్రభ)

కూడేరు మండలంలోని ఒక పల్లెటూరులో చదువు పూర్తి చేసుకుని మండలంలోకి అడిగి పెట్టాడు కానీ చదువు అబ్బలేదు. కానీ పాపం పని చేయడం చేతకాదు.. మరి బతికేదేట్లా... దానికి ఒక ప్లాన్ వేశాడు. అధికార పార్టీ సభ్యత కార్డును ఉపయోగించి గ్రామ స్థాయిలో నాయకుడిగా అవతారం ఎత్తి.. అధికార పార్టీ అనుచరులుగా చెప్పుకుంటూ అనధికారులను అధికారులను బెదిరిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ హల్చల్ చేయడంతో సహనం కోల్పోయిన బాధితులు ఫిర్యాదుతో నకిలీ వ్యవహారం కాస్త గుట్టు రట్టయింది, దాంతో అధికార పార్టీ ఇన్ని రోజులు ఇలాంటి నకిలీ వ్యక్తిని భుజాన మోసిందాని.. ప్రజలు ఒకరికి ఒకరు గుసగుసలాడుతున్నట్లు సమాచారం, అయితే వివరాలు ఇలా ఉన్నాయి అనంతపురం జిల్లా కూడేరు మండలం కలగల్లు గ్రామానికి చెందిన వై. హనుమంతు 2021 సంవత్సరంలో తనను ఏసీబీ అధికారిగా ఫోన్లో పరిచయం చేసుకుని, ముదిగుబ్బలో తహశీల్దారు గా పనిచేస్తున్న అన్వర్ హుస్సేన్‌ను ఫోన్ ద్వారా బెదిరించాడు. అవినీతి కేసులు పెట్టిస్తానని భయపెట్టి రూ.50 లక్షలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై అప్పట్లో కేసు నమోదైనా, నిందితుడు తప్పించుకుని తిరుగుతున్నాడు. జిల్లా, ఎస్పీ ఆదేశాలతో ఈ కేసును సవాలుగా తీసుకున్న సిఐ శివరాముడు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారాలు మరియు గోప్య సమాచారంతో నిందితుడి కదలికలను గమనించారు. దీంతో, ఏప్రిల్ 4, 2026న నిందితుడు ఎరుకల హనుమంతును పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని పోలీసులు తెలిపారు.

## కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమం నిర్వహించిన ఉషశ్రీ చరణ్



పెనుకొండ , ఏప్రిల్ 6 (అనంత ప్రభ)

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం, సోమందేపల్లి మండలం, సోమందేపల్లి మేజర్ పంచాయతీలోని బాలాజీ నగర్ నందు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి గడపకు వెళ్లి,జగనన్న ప్రభుత్వం ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాడని, ఎల్లప్పుడూ ప్రజలకు మంచి చేసే ఆలోచన ఉన్న జననాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు, నాడు జగనన్న ప్రభుత్వం ఉన్నప్పుడు చేనేతల కోసం ఎంతో కృషిచేసి, నేతన్నలకు ప్రతి ఒక్కరికి ప్రతి ఏడాది 24 వేల రూపాయలు అందించామన్నారు, అంతేకాక 50 సంవత్సరాలు దాటిన అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి ప్రతి నెల నూతన పెన్షన్ అమలు చేసిన ఏకైక నాయకుడు జగనన్న గారు అని అన్నారు, ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న ఎస్సి, ఎస్టి, బిసి.లకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను తీవ్రంగా అన్యాయం చేశారని, ప్రతి ఒక్కరికి వివరిస్తున్న రాష్ట్ర మాజీ మంత్రి,శ్రీ సత్యసాయి జిల్లా వైయస్ఆర్ సీపీ అధ్యక్షురాలు ఉ పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి కె.వి.ఉషశ్రీచరణ్ . ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండల నాయకులు, వైసీపీ కార్యకర్తలు, సోమందేపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..